# భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు..



రహ్మత్‌నగర్ డివిజన్ బూత్ కమిటీ నాయకులు, ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మాగంటి

### అభివృద్ధి , సంక్షేమ పథకాలను
## ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బంజారాహిల్స్,నవంబర్ 13: తొమ్మిదిన్నర ఏళ్లలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు రానున్న 15రోజులు ప్రత్యర్థి పార్టీలు చేసే కుట్రలపట్ల అప్రమత్తంగా ఉండాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రహ్మత్‌నగర్ డివిజన్‌లోని 63 పోలింగ్ స్టేషన్లకు చెందిన ఇన్‌చార్జీలు, బూత్ కమిటీ సభ్యులతో పాటు డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి కట్టెల శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్యరావు తదితరులు పాల్గొన్నారు. రెండో విడత ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వ్యూహాన్ని అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పోలింగ్ స్టేషన్ల ఇన్‌చార్జిలకు వివరించారు. గత తొమ్మిదిన్నర ఏళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ తెలుసని, బూత్‌స్థాయిలో ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి పథకాలను వివరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని, కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారారని, అలాంటి వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. నేతలు నజీర్, నాగరాజు, బషీర్, అరుణ్, రాకేశ్, ఫయాజ్, రవిశంకర్, ధనూజ, స్రవంతి, ఫయాజ్, జబ్బార్, జగన్, రాజు. కన్నా విలియం, ఆనంద్, సురేందర్, చేపల కృష్ణ, ఖదీర్ , సురేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్‌లో
## 20 మంది అభ్యర్థులు
### 33 నామినేషన్లు తిరస్కరణ.. 9 మంది స్వతంత్ర అభ్యర్థులు

జూబ్లీహిల్స్, నవంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్‌లో అభ్యర్థులు వేసిన 33 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం 38 మంది అభ్యర్థులు 53 నామినేషన్ సెట్‌లను దాఖలు చేశారు. అయితే ఎన్నికల నియమావళి ప్రకారం దాఖలైన నామినేషన్లనే అధికారులు స్వీకరించారు. రిటర్నింగ్ ఆఫీసర్ రవి ఆధ్వర్యంలో సోమవారం స్క్రూట్నీ ప్రక్రియ నిర్వహించారు. ఇందులో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 20 నామినేషన్లు ఆమోదించారు.

**ఎన్నికల సంఘం ఆమోదించిన నామినేషన్లు.. అభ్యర్థులు వీరే..**

1) సూదిరెడ్డి శివశంకర్ రెడ్డి : స్వతంత్ర అభ్యర్థి
2) జి.శ్రీకాంత్ : ఎస్‌పీపీఎస్
3) ఎం.వెంకట్ రెడ్డి : పాత పార్టీ
4) ఎం.ప్రసన్నాంబ : నవరంగ్ కాంగ్రెస్
5) ఎల్.దీపక్ రెడ్డి : బీజేపీ
6) ఎం.గోపీనాథ్ : బీఆర్ఎస్
7) నంద కిశోర్ : అలియెన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫోర్మ్స్ పార్టీ
8) ఎం.అజహరుద్దీన్ : కాంగ్రెస్
9) వి.నవీన్ యాదవ్ : ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్
10) ఎండి.రషీద్ ఫరాజుద్దీన్ : ఏఐఎంఐఎం
11) జి.చెన్నారెడ్డి : ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ
12) సురభి సింగ్ : స్వతంత్ర
13) ఎండి.ఇస్మాయిల్ ఖాన్ : స్వతంత్ర
14) సిదార్థ్ చక్రవర్తి : స్వతంత్ర
15) రాంబాబు వనపర్తి : స్వతంత్ర
16) ఎండి.అక్బరుద్దీన్ : స్వతంత్ర
17) ఆనంద రావు : స్వతంత్ర
18) కోనేటి సుజాత : బీఎస్పీ
19) షేక్ షరీఫ్ : స్వతంత్ర
20) షేక్ కరీం : స్వతంత్ర

### గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాగంటి

ఎర్రగడ్డ, నవంబర్ 13: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గులాబీ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతున్నది. తాజాగా బోరబండలో వందలాది మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం రాత్రి బోరబండలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ వారందరికీ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధం గా సీఎం కేసీఆర్ సుపరిపాలనను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనా విధానం, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై తెలంగాణ నలుమూలలా బీఆర్ఎస్‌లో చేరికల వెల్లువ చోటు చేసుకున్నదని అన్నారు. దశాబ్దాల చరిత్ర ఉన్న బోరబండతో పాటు పరిసర ప్రాంతాలు గతంలో కనీస వసతులకు నోచుకోలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా ఈ ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని వివరించారు. పార్టీలో చేరిన వారిలో బాబర్, అమీర్, హమీద్‌తో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్య, డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయకుమార్, కోఆర్డినేటర్ విజయసింహ, ఇన్‌చార్జి సిరాజ్, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం రాష్ట్ర నేత షేక్ సోహెల్‌అబ్దుల్లా , తదితరు లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

## బస్తీల్లో ప్రచార హోరు..
### బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటికి మద్దతుగా ఇంటింటి ప్రచారం..

ఎర్రగడ్డ, నవంబర్ 13: ప్రచారానికి ఇంకా రెండు వారాల సమయం ఉండటంతో గులాబీ శ్రేణులు బస్తీల్లో ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్ర జలకు వాస్తవాలను వివరిస్తున్నారు. ఆది, సోమవారాల్లో బోరబండ డివిజన్‌లో దాదాపు అన్ని బూత్‌ల పరిధిలో ప్రచారం సందర్భంగా వీధులు గులాబీమయంగా మారాయి. సైట్–1 కాలనీలో పార్టీ సీనియర్ నాయకులంతా కలిసికట్టుగా గడప గడ పకు వెళ్లి మైనార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలకు సర్కారు సంక్షేమ పథకాల గురించి వివరించారు. మాగంటికి అండగా నిలిచి ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలపించాలని పార్టీ నేతలు స్థానికులను కోరడం జరిగింది. అదే విధంగా కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం .. పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ ఫలాలు దక్కడం ఖాయమన్నారు. ప్రచారంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయకుమార్, సూర్యకళ, ఎంఏ సత్తార్, యూసుఫుద్దీన్, ఫసియుద్దీన్, జహంగీర్, అంజయ్య, ఆరిఫ్, ఇషాక్, సాయినాథ్, శశికుమా ర్, రహీం, సలీమా, ఉస్మాన్, సమీర్, పద్మ, కుమారి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.



బోరబండ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

### టపాసులు పడి తీవ్ర గాయాలు

వెంగళరావునగర్, నవంబర్ 13 :టపాసులు పడి ఓ దినపత్రికలోని ఉద్యోగి తీవ్రంగా గాయపడిన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సాయినాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఓ దినపత్రికలో పనిచేస్తున్న పరమేశ్వర్ (40) ఆదివారం రాత్రి 11.30 సమయంలో తన ద్విచక్ర వాహనంపై రహ్మత్ నగర్ నుంచి ఎర్రగడ్డకు బయలు దేరారు. అదే సమయంలో కృష్ణకాంత్ పార్క్ సమీపంలోని సతీష్ వైన్ షాపు సమీపంలో కార్తిక్ అనే వ్యక్తి టపాసులు కాల్చి రోడ్డు పైకి విసిరేశాడు. ఆ టపాసు వచ్చి రోడ్డుపై వెళ్తున్న పరమేశ్వర్ చెవికి తగిలింది. అతని కర్ణ భేరి పగిలిపోయి తీవ్ర రక్తస్రావమైంది. అతనికి చికిత్స కోసం పోలీసులు దవాఖానకు తరలించారు. బాధితుడు పరమేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### పరుపుల గోడౌన్‌లో అగ్నిప్రమాదం

వెంగళరావునగర్, నవంబర్ 13: దీపావళి టపాసులు పడి ఓ పరుపుల గోడౌన్ దగ్ధమైన సంఘటన యాదగిరి నగర్‌లో చోటు చేసుకుంది. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం.. రహ్మత్ నగర్ డివిజన్ యాదగిరినగర్‌లోని ఓ పరుపుల గోడౌన్ పై అర్ధ రాత్రి టపాసులు వచ్చి పడటంతో అంతా తగులబడింది. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రాత్రి రెండు గంటలకు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఫైర్ ఇంజన్ల సాయంతో మంటల్ని అదుపులోకి తెచ్చారు.



అగ్నిప్రమాద ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

### ఘనంగా హార్వెస్ట్ ఫెస్టివల్..

జూబ్లీహిల్స్,నవంబర్13: యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలోని టెర్ సెంటినరీ మెథడిస్ట్ చర్చిలో హార్వెస్ట్ ఫెస్టివల్ ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్ వెంకటేష్, శాంతి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శైలేష్ రెజ్‌నాల్డ్ హాజరై పండుగ విశిష్టతపై సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఫొటోగ్రాఫర్ డేవిడ్, చర్చి కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.



## బోరబండలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్..

ఎర్రగడ్డ, నవంబర్ 13: శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని బోరబండలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పశ్చిమ మండల డీసీపీ జోయల్‌డేవిస్, ఎస్సార్‌నగర్ డివిజన్ ఏసీపీ వెంకటేశ్వరరావు బోరబండ ఠాణా సిబ్బందితో కలిసి ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. సైట్–2, స్వరాజ్‌నగర్, బంజారానగర్, వినాయకరావునగర్ తదితర ప్రాంతాల మీదుగా రాజీవ్‌నగర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో సుమా రు 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. డీసీపీ మాట్లాడుతూ ..పతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకో వాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఘటనలు చోటు చేసుకున్నా పోలీసులు నిముషాల్లో అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కబెడతారన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని.. నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. బోరబండ ఠాణా డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్‌గౌడ్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



బోరబండలో ఫ్లాగ్ మార్చ్‌లో డీసీపీ, ఏసీపీ, పోలీసులు